
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కార్యసాధకుడు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**మర్రిపాడు,డిసెంబర్19,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గంలోనే అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక చిహ్నమైన శ్రీకామాక్షి సమేత సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యసాధకుడిగా మారి తన సొంత నిధులు 50లక్షలు అందజేసి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారని పలువురు నాయకులు పేర్కొన్నారు. బ్రాహ్మణ ఎల్లిలోని నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పలు మండలాల నాయకులు మాట్లాడుతూ సోమేశ్వరాలయ పునర్నిర్మాణంకోస ం పనులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి దేవాదాయశాఖ ద్వారా కోటి రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ నిధులతో ఆలయ రాజగోపురం నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి , దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డిల ఆశీస్సులతో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలా దైవకార్యక్రమ నిర్వహణకు ముందుకొచ్చి సొంత నిధులతో ప్రారంభించేలా చేసిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ఆ దేవని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

## కామాక్షితాయి సేవలో దేవాదాయశాఖ ప్రాంతీయ కమీషనర్



**బుచ్చి డిసెంబర్ 19 ప్రభాతవార్త** తిరుపతి జోన్ దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ ఎన్ .వెంకట సత్యనారాయణ మూర్తి జొన్నవాడ లోని శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయిని దర్శిం చుకున్నారు.దేవస్థానం చైర్మన్ పుట్టాలక్ష్మీ సుబ్రమణ్యం నాయుడు దంపతులు,దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపార్ఝుల గిరికృష్ణ అతిథులను ఆహ్వానించి వారి గోత్రనామాలతో పూజలు చేసి వారికి శేషవస్త్రములు, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఆలయ అర్చకులు ఆలయ విశిష్టత గురించి తెలియజేశారు.

## కావలి కాలువకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** కావలి కాలువ కింద సాగుచేస్తున్న పంటలకు నీటి ఇబ్బందులు వుండవని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం కావలి కాలువకు ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు. తుఫాన్ మూలంగా సోమశిలలో నీరు వచ్చి చేరిందన్నారు. దీంతో కావలి కాలువకు నీటిని విడుదల చేశామన్నారు. రైతులు పంటలను పండించు కోవాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు కూడా నీటితో నిండాయన్నారు. దీంతో రైతుల ఆశలు చిగురించాయన్నారు. చెరువుల్లోని నీరు,కావలి కాలువ ద్వారా విడుదల చేసిన నీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. సియం జగన్మోహన్‌రెడ్డి అధికారంలో వున్నంత వరకు మన రాష్ట్రంలో నీటి కొరత వుండదన్న నమ్మకం వుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో వర్షాలు లేక పంటలు ఎండిపోయాయన్నారు. రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. రైతాంగం విజ్ఞప్తి మేరకు కావలి,బో గోలు, దగదర్తి మండలాల రైతుల కోసం నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు వరినారుమడులు వేసుకొని పంటలు బాగా పండించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రైతు నాయకులు,వైసిపి నాయకులుపాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన




**సైదాపురం, డిసెంబర్ 19, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న రైతుల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ భూ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అర్హత కలిగిన రైతులకు భూ పట్టాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. అనంతరం సైదాపురం సచివాలయం-1 ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును రామ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. జగన్ ఎందుకు కావాలి అనే అంశంపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మాలకొండారెడ్డి, శివకుమార్‌నాయుడు, సుబ్బారెడ్డి, అభిరాజ్, భాస్కరరావు, రామ్‌గోపాల్‌రెడ్డి, సర్పంచ్ శారదమ్మ, శేఖర్ నాయుడు, వరప్రసాద్‌రాజు, పార్ధసారది, ఈశ్వరరాజు, రాఘవరెడ్డి, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

## రేపటి నుండి పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె నోటీసు



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్19,ప్రభాతవార్త** రేపటి నుండి పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని,ముఖ్యమంత్రి హామీ ప్రకారం సమానపనికి వేతనం ఇవ్వాలని,కార్మికులకు,కార్మికులకు రిస్క్ అలవెన్స్,గ్రాడ్యూటి,పెన్షనలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సిబ్బందిచి హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికుల రిస్ అలెవెన్స్,గ్రాడ్యూటి,పెన్షన్‌లతో పాటు పట్టణప్రాంతాల్లో సిబ్బందిని పెంచాలని డిమాండ్ 21నుండి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక సీఐటియు మున్సిపల్ వర్క్స్ యూనియన్ నగర, రూరల్ నాయకులు సునిల్‌కుమార్,అశోక్,సుజాత,దేశమూర్తిలు కార్పొరేషన్ మేనేజర్ ఇనాయతుల్లాని నిరవధిక సమ్మో నోటీసులు అందజేశారు.

## ముగ్గురమ్మవార్ల ఉత్సవ మొదటి చాటింపు



**అల్లూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త** అల్లూరు గ్రామ దేవతలైన శ్రీ గంగమ్మ, శ్రీ కలుగోళమ్మ, శ్రీ పోలేర మ్మ దేవతామూర్తుల ఉత్సవం మొదటి చాటింపును మంగళవారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువ ర్ధన్‌రెడ్డి, అల్లూరు ఊరు ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విష్ణువర్ధన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెద్దగొల్ల, పెద్దమాదిగ, పెద్దకాపుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి మొదటి చాటింపు నిర్వహించారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరు గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ, శ్రీ కలుగోళమ్మ, శ్రీ పోలేర మ్మ అమ్మవార్లకు ఎన్నో సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న గ్రామోత్సవం జనవరి 2,3 తేదిలలో నిర్వ హించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో మొదటి చాటింపు కార్యక్రమాన్ని నిర్వహిం చామన్నారు. అల్లూరులో పుట్టి ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో స్థిరపడిన వారు జిల్లా నలువైపుల నుండి గ్రామదేవతల ఉత్సవాన్ని కనులారా చూసేందుకు, కోరిన కోర్కెలు నెరవేరుతాయన్న నమ్మకంతో పెద్ద సంఖ్యలో భక్తులురావడం ఆనవాయితీ అన్నారు.ఉత్సవ కమిటీసభ్యులు, గ్రామప్రజలు, భక్తుల సహకారంతో ముగ్గురమ్మల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని తెలిపారు. దేవస్థాన ఇవో చిట్టిబాబు,దేవస్థాన చైర్మన్ ఏలూరు శివకుమార్‌రెడ్డి, ఊటు గోవిందరెడ్డి, మన్నె మాల సుకుమార్‌రెడ్డి, అనంతరాజు బాలకృష్ణరాజు, నలగట్ల శేఖర్‌రెడ్డి, ఇస్మాయిల్, ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, పుచ్చలపల్లి సుధాకర్‌రెడ్డి, మేడా వెంకటేశ్వర్లురెడ్డి, గొల్ల బాలాజీ, పెనుబోలు సుధీర్‌రెడ్డి, అల్లూరు ఉత్సవ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెడ్పిలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**నెల్లూరు అర్బన్,డిసెంబర్19,ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆనం అరుణమ్మ,ఎన్‌డిసిసిబి మాజీచైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి,జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సెమి క్రిస్మస్ వేడు కల్లో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో జిల్లా ప్రజాపరిషత్ సీఈవో,కార్యాలయ సిబ్బందితో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అరుణమ్మ మట్లాడుతూ ఈ రోజు అందరి సమక్షంలో ప్రీ క్రిస్మస్ పండుగ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని,అందరికి ప్రభువు ఆయురారోగ్యాలు,ఐశ్వ ర్యాలు చేకూర్చాలని కోరుకుంటున్నాను అని కిస్మస్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మీకు మీ కుటుబస సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అంతరం సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేశారు.జడ్‌పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్19,ప్రభాతవార్త** ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు హెచ్2 హెచ్‌సర్వే చేసినప్పటి నుండి నోటిఫికేషన్ షెడ్యూల్ వరకు రాజకీయపార్టీల సమావేశం నిర్వహించవలసిందిగా ఆదేశించినందుకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల లిస్ట్ నందు కల రేషన్‌లైజేషన్ వంటి అంశాలపై రాజకీయపార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్‌మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు.పలు విషయాలను చర్చింకున్నారు.కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికలకు సంబంధించి మంగళవారం జరిగిన ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల విభాగం అధికారులు దేవికుమారి,నిర్మలా నందబా బా,శ్రీనివాసులు,ధనుంజయరెడ్డి,దశయ్య పాల్గొన్నారు.

## అల్లీపురం డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్19,ప్రభాతవార్త** నెల్లూరునగరపాలక సంస్థ పరిధిలోని అల్లీపురం డంపింగ్ యార్డును కమిషనర్ వికాస్‌మర్మత్ మంగళవారం పరిశీలించారు.యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.పేరుకున్న వ్యర్థాలను పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేసి యార్డును పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.విడివిడిగా సేకరించిన తడి,పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ ప్రక్రియకు అనుకూలంగా యార్డులో డంపింగ్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారుల,సంజయ్,సురేష్,చాణక్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకట రమణ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 31న హిందూ సమ్మేళనం



**కలువాయి డిసెంబర్ 19 ప్రభాతవార్త** ఈనెల 31 మండలకేంద్రమైన కలువాయిలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలువాయి హిందూధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పేర్కొన్నారు.గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతు జనవరి 22 నుండి అయోద్యలో నూతనంగా ప్రారంభం కానున్న శ్రీరామమందిరం,శ్రీరామ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని అయోద్య నుండి గ్రామాలకు వచ్చిన శ్రీరామ చిత్రపటాలను ,కరపత్రాలను,అక్షింతలు ప్రతి ఇంటికి అందించే ప్రక్రియలో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల నుండి 31 న భజన బృందాలు,రామభక్తులు,కోలాట బృందాలు నిర్వహించనున్న నగర సంకీర్తనలో పాల్గొని భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారని వారు తెలిపారు. మండలం నుండి పెద్దఎత్తున ప్రజలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మల్లికార్జు న,రామ చంద్రయ్య,ఐప్రసన్నకు మార్, విజయ్‌బాస్కర్‌రెడ్డి,విశ్వనాద్‌రెడ్డి, శివకుమా ర్,జివి రమణయ్య, వాసవీక్లబ్ మండల అద్యక్షులు సోమిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిందలతో నన్ను బలహీనుడిని చేయలేరు

**నెల్లూరు సిటీ, డిసెంబర్ 19, ప్రభాతవార్త** నిందలతో తనను బలహీనుడిని చేయలేరని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తెలిపారు. సోషల్ మీడియాలో తన కుమారుడిపై వచ్చిన వార్తలపై స్పందిస్తూ నెల్లూరు వైసీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ తనపై వ్యక్తిగత విమర్శలు చేయడమే కాకుండా తన కుటుంబ సభ్యులపై నిందలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ డ్రగ్స్ కేసులో తన కుమారుడి అతని స్నేహితుల ప్రమేయం లేదని హైదరాబాద్ పోలీసులే క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. తనపై నిందలు వేసి అప్రతిష్టపాలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు. డ్రగ్స్ కేసు



ఘటనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏ విధమైన సంబంధం లేదన్నారు. ఈ కుట్రను పార్టీకి ఆపాదించాలని కొందరు ప్రయత్నం చేశారన్నారు. తమను మనోవేదనకు గురి చేసిన వారు ఎవరో తెలుసునని కోర్టులో తేల్చుకుంటానన్నారు. తన ఎదుగుదలను ఓర్వ లేక ఇలాంటి చర్యకు పాల్పడుతున్నారన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో నగరమేయర్ చిట్‌చాట్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్19,ప్రబాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 41వ డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులని నగర మేయర్ స్రవంతిజయవర్ధన్,స్థానిక కార్పొరేటర్ కువ్వకోలు విజయలక్ష్మీ లతో మంగళవారం ఉదయం కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకు న్నారు .ఈ సందర్భంగా నగరమేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ కార్మికుల కుటుంబ సభ్యుల పరిస్థితులు అడిగి తెలుసుకుని వారికి నా వంతు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు సైనికుల లాంటి వాళ్లు,వారి సేవలు లేకుండా నగ రప్రజలకు ఒక్కరోజు కూడా ఉండలేరని,అటువంటి పారిశుధ్య కార్మికుల జీవితాలకు భద్రల లేక ఏజెన్సీల ద్వారా జీతాలు తీసుకుంటూ ఈ నెల జీతాలు సమయానికి అందక సతమతమవుతున్న పరిస్థితి జగన్మోహన్‌రెడ్డికి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆప్కోస్ ,ఏర్పాటు చేసి ప్రతినెల అకౌంట్‌లోని జీవం ఒకవత తేదీలో పడేలా వారికి అండగా నిలవడం జరిగిందిని వివరించారు.నేను మేయర్‌గా రాక ముందు కేవలం 400మందికి మాత్రమే ఈస్ఐ కార్డులు పారిశుద్య కార్మికులు కలిగి ఉన్నారు.ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి దాదాపు 800మందికి ఈఎస్ఐ కార్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం పారిశుద్య కార్మికులపట్ల చిత్తశుద్ధితో ఉండే అటువంటి నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి కార్మికులంతా అండగా ఉండాల న్నారు. స్థానిక నాయకులు,అధికారలు పాల్గొన్నారు.

## రేబాలలో ఎన్‌ఆర్‌జిఎస్ గ్రామసభ

**బుచ్చి డిసెంబర్ 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో గ్రామ సర్పంచ్ లఘుంతోటి భాగ్యలక్ష్మీ అధ్యక్షతన ఎన్‌ఆర్‌జిఎస్ గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే గ్రామసభను ఎంపిడిఓ నరసింహారావు పర్యవేక్షించారు. గత సంవత్సరంలో జరిగిన ఎన్‌ఆర్‌జిఎస్ పనుల వివరాలు గ్రామసభలో చదివి వినిపించారు. రేబాల గ్రామంలో 885 పెన్షన్లు సక్రమంగా ఇస్తున్నారని సామాజిక తనీఖి చేసి గ్రామసభలో వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌ను తెరిపించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ శా ్యమ్‌సుందర్, సచివాలయ సిబ్బంది, ఎన్‌ఆర్ జిఎస్ సిబ్బంది, సామాజిక తనీఖి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష తెలిపారు. కావలిలో జరుగుతున్న కావలి పట్టణ మహాసభలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి పట్టణంలో ఏ విద్యార్థికి సమస్యలు వచ్చినా మొదటిగా స్పందించే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం అత్యంత సిగ్గుచేటన్నారు. అదే విధంగా జిల్లాలో వున్న సంక్షేమ హాస్టళ్లకు పూర్తి స్థాయిలో ఎక్కడా మౌలిక సదుపాయాలు అందే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడం ఆపాలన్నారు. అలాకానిపక్షంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వం ఈ మహాసభ స్ఫూర్తితో అలుపెరగని పోరాటాలు చేస్తుందని హెచ్చరికలు చేశారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ...కావలి పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని మంగళవారం ప్రకటించింది. పట్టణ నూతన అధ్యక్షులుగా పోకూరి మవీన్‌కుమార్, కార్యదర్శిగా ఎర్రంశెట్టి ఉదయ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా వి.అబీద్, పి.వర్షిత్, పి.లోకేష్, ఉపాధ్యక్షులుగా వి.రానా, పి.జయంత్‌కుమార్‌లు ఎంపికయ్యారు.

## కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



**కావలి రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** కావలి పెద్దచెరువు వద్ద వున్న ఏటూరి కళ్యాణమండపంలో జరిగిన కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఐక్యమత్యంగా కాపు సోదరులు వారి కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేసినందుకు కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, కాపు సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. కావలి కారొనేషన్ రీడింగ్ రూములో మంగవారం జరిగిన సమావేశంలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. నేను కావలికి వచ్చి దాదాపు 40 సంవత్సరాలైందని ఎన్నడూ జరగని విధంగా అత్యధిక సంఖ్యలో కాపు సోదరులు పాల్గొనడం నేను ఎన్నడూ చూడలేదని అందరికి ధన్యవాదాలు తెలిపారు. నా జీవితకాలం ఉన్నంత వరకు కాపుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. కాపులు ఐక్యమత్యంగా వుండాలని కోరారు. కాపు సోదరులు మాట్లాడుతూ కాపులు ఎక్కువ మంది వుండి కూడా రాజ్యాధికారం సాధించలేకపోయామన్నారు. రానున్న రోజుల్లో కాపులందరూ ఐక్యమత్యంగా వుండి రాజ్యాధికారాన్ని సాధించాలని కోరారు. ఈ సమావేశంలో దేవరకొండ శ్రీనివాసులు, సమ్మను వెంకట సుబ్బయ్య, దామిశెట్టి పూర్ణచంద్రరావు, పులగం ప్రసాదరావు, సాదు శ్రీధర్, బెల్లంకొండ వెంకట సుబ్బయ్య, పసుపులేటి బాబురావు, బచ్చు ప్రసాదరావు, తోకల వెంకటేశ్వర్లు, రామిశెట్టి కిషోర్, కాపు సోదరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతే అనారోగ్యానికి మూలం- జెడ్పీటీసీ భారతి
## బడేవారిపాలెం ముమ్మరంగా ఫాగింగ్

**వలేటివారిపాలెం డిశంబరు 19,ప్రభాతవార్త :** అపరిశుభ్రతే అనారోగ్యానికి దారితీస్తుందని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు.కావున ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె ప్రజలకు సూచించారు.మండలంలోని బడేవారిపాలెంలో మంగళవారం సర్పంచ్ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్యచర్యలు చేపట్టారు.ఆరోగ్యపరిరక్షణలో బాగంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాగింగ్ చర్యలు ముమ్మరంగా చేపట్టారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో దోమల నివారణ మందు పిచికారీ చేశారు.ఓవర్‌హెడ్‌ట్యాంకును క్లోరినేషన్ చేశారు.మురుగుకాలువల్లో వ్యర్ధపదార్ధాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రజల ఆరోగ్యపరిరక్షణకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇందులో బాగంగానే ఆరోగ్యశ్రీ పథకం వ్యయపరిమితిని రూ.25లక్షలకు పెంచిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మద్రిపూడి మాధవి,వైసీపీ నేతలు ఇంటూరి హరిబాబు, చంద్రమౌళి, కొల్లూరి లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఊపి రైలును ప్రారంభించిన అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త-విద్య** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పూర్తి అయిన సందర్భంగా ఆ వేడుకలను విజయనగరం జిల్లా భోగాపురం మండలం. పోలిపల్లిలో జరిగే సభకు, టీడీపీ శ్రేణులు భారీగా చేపట్టిన కార్యక్రమానికి, టీడీపీ రాష్ట్ర అధిష్టానం ఈ జిల్లా నుంచి ఆ వేడుకకు భారీగా తరలివెళ్ళేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమైన తరుణంలో ఒక ప్రత్యేక రైలును వేయడం జరిగింది. ఆ రైలు బోగీలకు పసుపుజెండాలతో టీడీపీ శ్రేణులు నింపేశారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్ మొత్తం పసుపుమయంతో కళకళలాడింది. రైల్వేస్టేషన్‌కి 6గంటల నుండే టీడీపీ నాయకులు, కార్యకర్తలతో, వచ్చేవారు, పోయేవారితో కిక్కిరిసిపోయింది. స్టేషన్‌లో ఎటుచూసినా పసుపురంగమయమే. నాయకులు, కార్యకర్తలు వారి, ఐడీకార్డులను వేసుకుని మరీ యువగళం-నవశకం కార్యక్రమానికి ఎంతో ఉత్సాహంగా అన్ని బోగీల్లో ఖాళీ అనేది లేకుండా నిండిపోయారు. ఆ రైలుని మంగళవారం రాత్రి 8గంటల 30నిమిషాలకు ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న ప్రధాన రైల్వేస్టేషన్‌లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ జెండాను ప్రారంభించాడు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర విజయోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంత భారీఎత్తున తరలిరావడం చూస్తూంటే తనకు ఎంతో సంతోషంగా ఉందని అజీజ్ ఆనందాన్ని వ్యక్తంచేశాడు. రానున్న సార్వత్రిక 2024ఎన్నికల గెలుపు నేడే బీజం పడిందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్రాన్ని పట్టిన చీకటి తెరలు త్వరలోనే తొలగిపోనున్నాయని యువగళం వేడుక విజయోత్సవ సభకు తరలివెళ్ళేందుకు వచ్చిన జనసందోహంతో టీడీపీ విజయం తధ్యమని తెలుస్తోందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చేందుకే గడపగడపకు మన ప్రభుత్వం

**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి సమస్యలు పరిష్కారానికి కృషి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు.కావలి పట్టణం 16వ వార్డు చంద్రబాబునగర్ కాలనీలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ పేరం వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు నాయబ్‌రసూల్, నాగేశ్వరమ్మ, కందుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించండి

**వరికుంటపాడు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో ఇచ్చిన మా టకు కట్టుబడి తమ డిమాండ్లను వెంటనే పరిష్క రించాలంటూ మండలంలోని అంగన్‌వాడీ సిబ్బంది తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ వైఖరి మార్చుకొని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది నినాదాలతో హోరెత్తించారు. పసి పిల్లలకు ప్రతి నిత్యం తాము అందుబాటులో ఉంటూ వారి ఆలనా పాలనా చూసే తమ పై ప్రభుత్వం దయతలచి మా సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. ఈ కార్యక్రమములో యూనియన్ నేతలు ఉమామహేశ్వరి, లక్ష్మికాంతమ్మ, టి.వెంగమ్మ, మహాలక్ష్మి, పద్మావతి, చిన్నమ్మ, శారదా పాల్గొన్నారు.



# 23వ డివిజన్ పడారుపల్లిలో వైఏపీ నీడ్స్ జగన్

**నెల్లూరు సిటీ, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనలతో రూరల్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ పడారుపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా), క్లష్టర్ -02 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి హాజరై స్థానిక డివిజన్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సందర్భంగా సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ఫలకాన్ని ముందుగా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు చేముడుగుంట కేశవులు, పాలేటి శివకుమార్, దావులూరి లోకేష్, గ్రామ నాయకులు ప్రతి ఇంటికి వెళ్ళి గత టీడీపీ పాలనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనకు తేడాను ప్రజలకు వివరించారు. 2024 సాధారణ ఎన్నికల్లో పెద్దలు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మండల జేసీఎస్ కన్వీనర్ మోయిళ్ళ సురేష్‌రెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, మస్తాన్‌రెడ్డి, రమణయ్య, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, కొండారెడ్డి, జిలాని, శేఖర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగులకు అన్నదానం

**నెల్లూరు టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ ఎంఎస్ఆర్ స్పాస్టిక్ సెంటర్ నందు మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర సభ్యులు తలారి బాలసుధాకర్ ఆధ్వ్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. తలారి బాలసుధాకర్ మాట్లాడుత ఈ రోజు నేను మీ మధ్య ఉన్నానంటే ప్రభువు దయవల్లే అని అన్నారు. అదే విధంగా ఈ పిల్లలను చూస్తే చాలా బాధగా ఉందని, ఈ పిల్లలకు ఒక్క పూట భోజనం పెట్టడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పుట్టిన రోజు, పెళ్లి రోజు సందర్భంగా లక్షలు ఖర్చు చేయకుండా మానసిక వికలాంగులకు ఒక్క పూట భోజనం పెడితే చాలా తృప్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అగ్రికల్చర్ మాజీ డైరక్టర్ కనకట్ల రఘురాం, ముదిరాజ్, దద్దోలు రమణయ్యగౌడ్, నలుబోలు బలరామయ్య నాయుడు, వేలూరు రంగారావు, గాలి రఘురామయ్య నాయుడు, గుర్రం సురేంద్రబాబు, పాబోలు సత్యం, నున్నా సుబ్రహ్మణ్యం, అరిగేలా సాయిరాం పాల్గొన్నారు.



# వైకాపా ప్రచార కమిటీ ప్రధానకార్యదర్శి గా అంకినపల్లి నరసింహారెడ్డి





**దుత్తలూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** గత ఎన్నికల సమయం నుండి మేకపాటి సోదరులకు విధేయుడుగా ఉంటూ, పార్టీ పై అభిమానంతో సొంత డబ్బులు వెచ్చించి, 24 గంటల పాటు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన అంకినపల్లి నరసింహారెడ్డి కి జిల్లా వైకాపా ప్రచార కమిటీలో ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. అలాగే మండలంలోని తెడ్డుపాడు గ్రామానికి చెందిన అడుసుమల్లి శ్రీహరి నాయుడు ను సైతం అదే కమిటీలో జాయింట్ సెక్రటరి గా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి గా నియమకం అయిన అంకినపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవి రావాడానికి కృషి చేసిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్ రెడ్డిలకు రుణపడి ఉంటానన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఉదయగిరి

# మాకిచ్చిన హామీల్ని అమలు చేయాలి పోస్ట్‌కార్డులు పంపిన అంగన్‌వాడీలు

**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త :** మాకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బైఠాయించి పోస్టుకార్డులు పంపుతున్నట్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, తుమ్మల వెంకయ్య, నరహరి, ఇ.కృష్ణయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రఘురావమ్మ, సుభాషిణి, కళావతి, వజ్రమ్మలు మాట్లాడారు. డిమాండ్ల సాధనలో సమ్మెలో వుండగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లకు వేసిన తాళాలు పగులగొట్టడం చాలా దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాలయాపన చేసి ఉద్యమాన్ని నీరుగార్చాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మద్దతు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల కోర్కెల్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్‌వాడీలకు మద్దతుగా నేతలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఎమ్మార్పీఎస్ కావలి పట్టణ అధ్యక్షులు మందా మహేష్, పట్టణ నాయకులు మందా రసూల్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్ల మాదిగ, ఎంఎస్పి జిల్లా గౌరవాధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఏసుపోగు జయరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి గ్యార జానకిమాల తదితరులు పాల్గొని మాట్లాడారు. మందాకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర స్థాయిలో ఈ ఉద్యమానికి అండగా వుంటామని హామీ ఇచ్చారు.



## విద్యార్థులలో నైపుణ్యాలను పెంచాలి

**బుచ్చి డిసెంబర్ 19 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలో మండలంలోని రేబాల సెయింట్ థామస్ స్కూల్ కోవూరు నియోజకవర్గంలోని ప్రవేటు పాఠశాలల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతిధులుగా జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్,జిల్లా కార్యదర్శి వెంకటరామయ్య తదితరులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు శ్రీదర్ మాట్లాడుతు జనవరిలో 10 వతరగతి విద్యార్థులకు కీర్తి శేషులు మనోహార్‌రెడ్డి టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రవేటు పాఠశాలలను పదోతరగతి విద్యార్థులను 5600 మంది పాఠశాల స్ధాయిలో పాల్గోంటారని ప్రతి పాఠశాల నుండి టాప్ ఫైవ్‌మెంబర్స్ నియోజకవర్గం నుండి ప్రతి పాఠశాల నుండి ముగ్గరు జిల్లా స్ధాయికి వస్తారని జిల్లా స్ధాయిలో వారందరికి ఫిబ్రవరి 4 వ తేది పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.పదో తరగతి విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడం కోసం ఈ పరీక్ష వారికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల సమస్యలపైన సభ్యులంరు చర్చించారు. సమావేశంలో అపస్మా బుచ్చి మండలం అద్యక్షులు అయిబ్‌ఖాన్, రామసుబ్బారెడ్డి, రాధిక మేడం, షేక్.మున్నా, మస్తాన్‌సాహెబ్, మల్లేశ్వర్‌రెడ్డి, రవి,శ్రీనివాస్, నియోజకవర్గంలోని కరస్పాండెంట్‌లు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగోట్టడం అన్యాయం



**చేజర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త :** జిల్లా అధికారుల ఆదేశాను సారం మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి తెరవడం అన్యాయమని అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు వేణుమాధవి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత వారం రోజుల నుండి న్యాయమైన డిమాండ్లకోసం సమ్మె బాట పట్టడం జరిగింది.అయితే రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అధికారులు న్యాయమైన డిమాండ్లు పరిష్కారాం చేయకపోవడంతో అంగన్‌వాడీ వర్కర్స్ సమ్మెను తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. దీనితో అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులు తాళాలు పగలగొట్టి సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉండడం తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆమె కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన సచివాలయ సిబ్బంది

**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలో నిర్వహించబడుతున్న అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను మంగళవారం పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషా, విఆర్వో మల్లికార్జునరావుల ఆధ్వర్యంలో పగులగొట్టి తెరిపించారు. ఐసిడిఎస్ కార్యకర్తలు, సహాయకులు ఈ నెల 12వ తేది నుండి రాష్ట్ర స్థాయి యూనియన్ పిలుపు మేరకు నిరవధికంగా తమ డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న విషయం విధితమే. సమ్మెపై కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను అంగీకరించకపోగా అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయ ఉద్యోగుల చేత నిర్వహించాలన్న ఉత్తర్వులు అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీటిని తెరిపించాలని నిర్ణయించారు.

## ఓట్లు తొలగింపు కు 74 ధరఖాస్తు చేయడం అన్యాయం

**చేజర్ల డిసెంబర్ 19 ప్రభాతవార్త :** మండలంలోని ఉలవపల్లి గ్రామంలో ఇటీవల అధికార పార్టీకి చెందిన ఒ వ్యక్తి ఫాం-7 ధరఖాస్తులు 74 ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయడం అన్యాయమని వారిపై చర్యలు తీసుకోవాలని మండల బిజెపి ఓబిసి మండలాద్యక్షులు వెంకట కృష్ణా తెలిపారు. మంగళవారం ఆయన స్ధానిక విలేఖర్లతో మాట్లాడుతు గ్రామంలో ఉన్నటువంటి వారి ఓట్లను తొలగించాలని అనుకోవడం అన్యాయమని అన్నారు. అలాంటి వారిపై మండల అధికారులు విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పుణ్యక్షేత్రంలో అధ్వానంగా రోడ్లు



**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పసన్న వెంకటేశ్వరస్వామి సన్నిధిలో రహదారులు రొచ్చురొచ్చుగా తయారయ్యాయి. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకే నీరు నిలిచి రహదారుల వెంట దుర్వాసన వెదజల్లుతుంది. ఈ మార్గాలలో ద్విచక్రవాహనాలు సైతం వెళ్ళలేని పరిస్థితి నెలకొనింది. దీంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. గతంలో ఈ రహదారులలో ఆక్రమణలు తొలగించి వెడల్పు చేయాలని, రోడ్ల విస్తరణతో పాటు డ్రైనేజి కాలువలు నిర్మించాలని చేపట్టిన ప్రతిపాదనలన్ని అమలుకు నోచుకోకపోవడంతో రోడ్ల పరిస్థితి అధ్వానంగా వుంది. పుణ్యక్షేత్రానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా రోడ్లను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.ఈ విషయంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు ఎమ్మెల్యేచే ఎస్వీపియం ఛానల్‌కు సాగునీరు విడుదల



**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని ఎస్వీపియం ఛానల్ ఆయకట్టు కింద వున్న రైతులు వరి పంట వేసుకునేందుకు కావలి కాలువ నుంచి ఎస్వీపియం ఛానల్‌కు బుధవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారికంగా సాగునీటిని విడుదల చేస్తారని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తెలిపారు. బోగోలులో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు ఈ రోజు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని తెలిపారు. కావలి కాలువ నుండి ఎస్వీపియం ఛానల్‌కు బుధవారం విడుదల చేస్తారని తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలకు సోమశిల జలాశయానికి, చెరువులకు పుష్కలంగా నీరు రావడంతో రైతులు పంటలు వేసుకునేందుకు జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణ్‌ల దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లి కావలి కాలువకు 5 టియంసిల నీటిని విడుదల చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు.రైతులు, అధికారులు నీటిని వృధా కానీయకుండా సమన్వయంతో పనిచేసి పంటలు పండించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు పగులగొట్టిన సచివాలయ సిబ్బంది

**జలదంకి,డిశంబర్19,ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన జలదంకిలో సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాల తలుపుల తాళాలు పగులగొట్టా రు.ఉదయం నుంచే ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్,వి.ఆర్.ఒ,సిబ్బంది ఆయా కేంద్రాల వద్దకు చేరుకున్నారు.మొదటిగా తాళాలు తీయమని కార్య కర్తలను కోరారు.దీనికి వారు నిరాకరించడంతో తాళాలు పగులగొట్టారు.ఇది హాట్ టాపిక్‌గ మరింది.

## డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ



**అనంతసాగరం ,డిసెంబర్19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీకార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఎంపిపి పెయ్యల సంపూర్ణ, మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధనరావ్, జెసిఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, హాజరయ్యారు. ఈసందర్భంగా జెసిఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ వైద్యం కోసం పేదలు ఏ ఒక్కరూ అప్పులపాలు కాకూడదనే తాపత్రయంతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ చూడని విధంగా ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స వ్యయ పరిమితిని 25లక్షలకు పెంచుతూ వైసిపి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలకం-1 పరిధిలో 729 ఆరోగ్యశ్రీకార్డులు మంజూరయ్యాయన్నారు. ఎఎన్ఎం లకు , వాలంటీర్లకు ఆరోగ్యకార్డులపై అవగాహన కల్పించారు.

## రూ.40కోట్లు దోచుకున్న సిగ్గులేని ప్రభుత్వం




**నెల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త- వైద్యం :** రైతులు, హమాలీలకు రవాణా ఖర్చులకు అందాల్సిన రూ.40కోట్ల రూపాయలను ఈ సిగ్గుమాలిన వైసీపీ ప్రభుత్వం దోచుకుందని తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశం దినేష్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల వద్ద నుండి 2021 మరియు 2022 సంవత్సరాలకు గాను సేకరించిన కొనుగోలు చేసిన ధాన్యంకి చెందిన మహాలీ ట్రాన్స్‌ఫోర్ట్ ఛార్జీలు దాదాపుగా 40 కోట్ల రూపాయల బకాయిలు కేంద్రం ఎఫ్‌సీఐ ఎప్పుడో చెల్లించినప్పటికి ఇంత వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. అరకొర నిధులు కేవలం 7.65 కోట్ల నిధులు హమాలీ ఛార్జీలు డీసీఎంఎస్, సొసైటీలకు విడుదల చేసినా వారు కూడా ఇంత వరకు రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం అని తెలిపారు. డీసీఎంఎస్ పరిధిలోకి వచ్చిన 2.14 కోట్ల నిధుల్లో ఒక్క రూపాయి కూడా రైతులకు చేరకపోవడం ఆ నిధులు ఏమైపోయాయి.. ఎవరి జేబులోకి వెళ్లాయి అనేది అనుమానం వస్తుందని, అసలు ప్రసన్న కుమార్‌రెడ్డికి డీసీఎంఎస్ ఉన్న సంబంధం ఏమిటి ఎందుకు రైతుల బకాయిల విషయంలో పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కి రైతు నాయకులు అనేక సార్లు ఫిర్యాదు చేసిన తరువాత వచ్చిన విచారణా కమిటీకి కూడా నిజాలు తేల్చి డీసీఎంఎస్ డబ్బులు రైతులకు ఇవ్వాలని తేల్చి చెప్పినా కూడా రైతులకు ఇవ్వకపోవడం వెనుక ఉన్న కుట్ర ఏమిటని ఈ దోపిడి ఎవరు చేస్తున్నారని ప్రశ్నించారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న ఈ ప్రభుత్వం ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రైతు ద్రోహి అని పట్టించుకోని జిల్లా మంత్రి, డెల్టా ప్రాంత ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిలు రైతు కష్టాన్ని దోచుకుంటున్న దోపిడీ దారులు అని తీవ్ర విమర్శ చేశారు. వెంటనే రైతు బకాయిలు చెల్లించకపోతే రైతు ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు రైతు అధికార ప్రతినిధి మాతూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ, చైతన్య, కోవూరు మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, ఇందుకూరు పేట మండల పార్టీ అధ్యక్షులు వీరేంద్ర, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌బాబు, కోవూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేష్, ఐటీడీపీ కోవూరు నియోజకవర్గ కన్వీనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై పన్ను దారుణం




**నెల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం :** దేశంలో ఎక్కడా లేని విధంగా చెత్తపై పన్ను వేయడం దారుణమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 6వ డివిజన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యస్పందన వస్తుందన్నారు. నెల్లూరు ప్రజలు ప్రశాంత వాతావరణం కోరుకుంటున్నారని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా అరాచకపాలన వైసీపీ ప్రభుత్వం సాగిస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికాదని హితవుపలికారు. అభివృద్ధి పనులు చేసి ప్రజలకు మంచి చేయాలని సూచించారు. వ్యాపారస్తులు వైసీపీ ప్రభుత్వంలో పెరిగిన పన్నులు, కరెంటు బిల్లులతో సతమతమవుతున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రజలపై భారం మోపిన సందర్భాలు లేవన్నారు. ఛాలెంజింగ్‌లు నవ్వుకోవడానికి తప్పా అభివృద్ధికి పనికి రావని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వారు ప్రజలకు సేవ చేయాలన్నారు. తమ హయాంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపామని తెలిపారు. ఆపదల సమయంలో టీడీపీ శ్రేణులు ఎప్పుడు ముందుంటారన్నారు. తుఫాన్ సమయంలో ఇబ్బందులు పడిన ప్రజలను ఆదుకున్నారా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తన విజ్ఞప్తి మేరకు సహాయకచర్యలు చేపట్టిన నగర కమీషనర్‌ను అభినందిస్తున్నట్లు చెప్పారు. ప్రజాధరణతో 2024 ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాజానాయుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, 6వ వార్డు అధ్యక్షులు కొండ ప్రవీణ్ శంకర్, ఇన్‌ఛార్జి అన్నపూర్ణ, జనరల్ సెక్రటరీ సాయి, యూనిట్ ఇన్‌ఛార్జి నరహరి, రామకృష్ణ, బూత్ కన్వీనర్ మల్లిక, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

**కావలి రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికులు తగు జాగ్రత్తలు పాటించాలని మహా సిమెంట్ ఎఆర్‌యం టి.విష్ణువర్ధన్, మార్కెటింగ్ ఆఫీసర్ గణేష్, సాంకేతిక నిపుణులు పవన్‌కుమార్. బాబుజాన్‌లు తెలిపారు. మహా సిమెంట్ ఆధ్వర్యంలో కావలి పట్టణ, పరిసర ప్రాంత భవన నిర్మాణ కార్మికులు,తాపీ మేస్త్రిలకు స్థానిక ది హోల్‌సేల్ కట్ పీసెస్ కళ్యాణ మండపంలో భవన నిర్మాణ కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యాధునిక పద్ధతులపై అవగాహన కార్యక్రమం జరిగింది. కావలి పట్టణంలోని రమేష్ స్టీల్స్, సిమెంట్ వారి సహకారంతో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తాపీ మేస్త్రీలు, కార్మికులు జాగ్రత్తలు పాటిస్తూ అత్యాధునిక పద్ధతులతో భవనాలను నిర్మించాలని కోరారు. మహా సిమెంట్ వారు అందిస్తున్న ఉచిత సాంకేతిక సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం తాపీ మేస్త్రిలకు బహుమతులు ప్రదానం చేశారు.

## గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

**వింజమూరు,డిసెంబర్19,ప్రభాతవార్త :** ఉదయగిరి సబ్‌డివిజన్ పరిధిలోని నిరామణమ వుతున్న గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ శాఖ ఇఇ రంగవరప్రసాద్ తెలిపారు. మంగళవారం వింజమూరులోనిహౌసింగ్ కార్యాలయంలో ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి మండలాల హౌసింగ్ ఎఇ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈసమావేశంలో సబ్‌డివిజన్ పరిధిలో నిర్మాణాల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని , లబ్ధిదారులకు నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకునేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో డిఇ పోతినేని రామకృష్ణ, దుత్తలూరుఎఇ నెఫ్రాన్, వింజమూరు ఎఇ మహేష్‌నాయుడు, కలిగిరి ఎఇ వెంకటేశ్వర్లురెడ్డి, వర్క్ఇన్స్‌పెక్టర్ సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ధర్నాకు తెలుగుదేశం పార్టీ సంఘీభావం

**ఉదయగిరి,డిసెంబర్19,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఉదయగిరి,వరికుంటపాటు,దుత్తలూరు,సీతారామపురం మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న ధర్నా 6వ రోజుకు చేరింది.గత కొన్ని రోజులుగా సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య,సిఐటియు అంగన్వాడీ కార్మిక సంఘ తరుపున నిర్వహిస్తున్న ఈ ధర్నాలు మరింత ఉధృతం చేస్తామని సంఘ నాయకులు తెలిపారు.అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న ధర్నాకు ఉదయగిరి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతబోయిన బయన్నయాదవ్ తెలుగుదేశం పార్టీ తరుపున మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలను సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో మోసపూరితమైన కల్లబొల్లి మాటలు చెప్పా వారిని నేడు నట్టేన ముంచే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పి వారిని మోసం చేశారని తెలిపారు.టిడిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడు ఉన్న నిత్యావసరాల రేట్ల కంటే అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచడం జరిగిందని గుర్తుచేశారు.గత కొన్ని రోజులుగాఅంగన్వాడీ కేంద్రాల పరిధిలో పసిపిల్లలకు,బాలింతలకు ఇవ్వాల్సిప పౌష్టికాహారం ఎక్కడికక్కడ నిలిచిపోయిందని,మానవతా దృక్పదంతో నైనా అంగన్వాడీ కార్యకర్తలతోప్రభుత్వం చర్యలు జరపాలని,వారి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.వైసీపీ ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీ కార్యక్రమలకు తగిన న్యాయం చేయకపోతే తెలుగుదేశం పార్టీ తరుపున ధర్నాను మరింత ఉధృతం చేసి మండల కార్యాలయాలను దిగ్బందం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రమీల,రమాదేవి,అంగన్వాడీ కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి మండలంలో అంగన్వాడీ సెంటర్లను తెరిపించిన అధికారులు

**ఉదయగిరి,డిసెంబర్19,ప్రభాతవార్త:** ఉదయగిరి మండంలోని అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న ధర్నాను విఫలం చేసే దిశగా ప్రభుత్వం నేడు అంగన్వాడీ సెంటర్లను రెవెన్యూ సిబ్బంది,సచివాయల సిబ్బంది సహకారంతో ఓపెన్ చేయించింది.పసిపిల్లలకు,బాలింతలకు అందించాల్సిన పౌష్టికాహారం గత వారం రోజులుగా అంగన్వాడీ కార్యకర్తల ధర్నా వలన వారికి అందకపోవడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య నిపుణుల ఆలోచనలతో వారందరికీ ఆయా సెంటర్లలో పౌష్టికాహారాన్ని అందించడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు.గ్రామాలలోని ప్రజలు స్వచ్ఛందంగా రెవెన్యూ అధికారులు,సచివాలయ సిబ్బందికి సహకారాన్ని అందించి అంగన్వాడీ సెంటర్లను తెరిపించడానికి సహాయం చేశారని వారు తెలిపారు.ఉదయగిరి మండలంలోని ఉన్న అంగన్వాడీ సెంటర్లతో పాటు శకునాలపల్లి, పంటగానిపల్లి, తిరుమలాపురం,వెంగల్‌రావునగర్ మొదలైన దాదాపు 19గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లను తెరిపించామని అధికారులు తెలిపారు.కానీ ఒకటి,రెండు చోట్ల గ్రామస్తులు అధికారులను అడ్డుకుని అంగన్వాడీసెంటర్ల తెరవనివ్వలేదని వారికి పరిస్థితిని వివరించే కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో వెంకట్,విఆర్‌వో అనూష,మస్తాన్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం కావాలని ప్రజల్లో బలమైన ఆకాంక్ష ఉంది

**నెల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త- వైద్యం :** తెలుగుదేశం పార్టీ, జనసేనల కూటమి గెలిచి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి వివరించారు. మంగళవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, నక్కల గుంటకు చెందిన కంచి శివ వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా గిరిధర్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ మా కుటుంబ సభ్యులే, తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికి అన్ని రకాలుగా మా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ నుండి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీలు కంటే సాయిబాబా, జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, కార్పొరేటర్ చేజర్ల మహేష్, డివిజన్ అధ్యక్షులు దారా మల్లి, టీడీపీ నాయకులు నవీన్, గంటా దేవిడ్, పోతురాజు, రవి, దేవదానం, దిలీప్‌రెడ్డి, జాలే మధు,దిండు మధు, సాగర్ భరత్, బాలసిద్ధయ్య, సుబ్రహ్మణ్యం, విజయ్‌కుమార్, హెచ్‌ఎస్ రెడ్డి, దారా దయాకర్, సునీల్, నాగరాజు, అంబటి మణి, నెల్లూరు శ్రీనివాసులు, కోటయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీను, పుష్పమ్మ, మునీర్, ముని తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రం కు వెళ్ళే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి




**వింజమూరు ,డిసెంబర్19,ప్రభాతవార్త :** మండలంలోని నల్లగొండ్ల లక్ష్మీనర్శింహస్వామి ఆలయానికి వెళ్ళే రోడ్డుమార్గాన్ని అభివృద్ధి చేయాలని ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి కేంద్రమంత్రి నితినిగడ్కారికి వినతిపత్రం అందజేశారు. వింజమూరులోని మోటచింతలపాళెం రహదారి నుండి గుండెమడకల, నల్లగొండ్ల గ్రామాల మీదుగా నందవరం కూడలి వరకు డబుల్‌రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. చారిత్రక మహిమాన్వితమైన శ్రీ గుహమల్లీశ్వర లక్ష్మీనర్శింహస్వామి కొలువై ఉన్నారని ప్రతి ఏటా ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు వస్తారని అంకినపల్లి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.ఆలయ ప్రాముఖ్యత, అక ్కడకు వస్తున్న భక్తుల దృష్ట్యా 28కిలోమీటర్ల డబుల్ రోడ్డు ఏర్పాటయితే ఆలయ అభివృద్ధితోపాటు సమీపంలోని గ్రామాలకు సరైన రహదారిసౌకర్యం కలుగుతుందని అంకినపల్లి ఓబులురెడ్డి తెలిపారు. నెల్లూరుపార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు రోడ్డుమార్గం ఆవశ్యకత గురించి వివరించారు.వారి చొరవతో నితిన్‌గడ్కారి అప్పాయింట్‌మెంట్ ఇప్పించడంతో గడ్కారిని రోడ్డుమంజూరు చేయాలని కోరానని తెలిపారు. ఈనివేదికలను పరిశీలించిన గడ్కారి రోడ్డును మంజూరు చేస్తామన్నారని అంకినపల్లి ఓబులురెడ్డి తెలిపారు.

## వినూత్న రీతిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**వింజమూరు,డిసెంబర్19,ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని సమగ్రశిక్ష లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు మంగళవారం వినూత్న రీతిలో మోకాళ్ళపై నిలబడి తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్‌ఆర్‌పాలసీ ఇచ్చి వేతనాలు పెంచాలని 4వ రోజు పెన్‌డౌన్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించకుంటే 20నుండి నిరవధిక సమ్మెకు వెళతామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం తమ బాగోగుల గురించి శ్రద్ధ తీసుకునేవరకు తమ నిరసన కొనసాగుతుందని, తమ నిరసనను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తమకు సహకరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది సిఆర్‌ఎంటిలు, పిటిఎల్, ఐఇఆర్‌టి మౌనిక, జలీల్, హాజరత్‌రెడ్డి, ఎస్.కె.బాషా, మాచర్ల ,ఎస్.కె.జమీర్, ఎన్.అంజయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో పశువిజ్ఞానబడి



**వింజమూరు,డిసెంబర్19,ప్రభాతవార్త :** వింజమూరు మండలం తమిదపాడు పశువైద్యకేంద్రపరిధిలోని కాటేపల్లి రైతుభరోసాకేంద్రం వద్ద మంగళవారం చాకలికొండ పశువైద్యాధికారి కొమ్మికోటేశ్వరరావ్ ఆధ్వర్యంలో పశుపోషకులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతు కిసాన్ క్రెడిట్‌కార్డులు పంపిణీ చేశారు. 1962 అంబులెన్స్ సేవల గురించి తెలిపారు. జీవాలకు పారుడు రోగ నివారణకు టీకాలు వేసే విధానం గురించి అవగాహన తెలిపారు.రైతుభరోసా కేంద్రం ద్వారా ఇచ్చే ఆరోగ్య సంరక్షణ కార్డుల పంపిణీని గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో పశు సహాయకులు హాజరత్తయ్య, పాడిరైతులుపాల్గొన్నారు.

## కావలి కాలువ ఆయకట్టులో ప్రతి ఏకరా పండిస్తాం

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**సంగం డిసెంబర్ 19 ప్రభాతవార్త** కావలి కాలువ ఆయకట్టులో ప్రతి ఏకరా పండిస్తామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సంగంలో కావలి హెడ్‌రెగ్యులేటర్ వద్ద కావలి కాలువకు నీటిని విడుదల చేసిన సందర్భంగా ఆయన స్దానిక విలేఖర్లతో మాట్లాడుతు దేవుడు దయవలన వర్షాలు పడడంతో సోమశిల డ్యామ్‌కి కొంత మేర నీరు చేరిందని అలాగే పలు చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయని అన్నారు. సాగునీరు పుష్కలంగా ఉండడంతో డెల్టాతోపాటు నాన్ డెల్టాకు పంటలు పండించుకునే అవకాశం రావడం సంతోషకరంగా ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, సిఎం జగన మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో సాగు నీటి కొరత లేదని అన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో కరువు తాండ విస్తుందని అన్నారు. రైతులు సాగునీరు వృదా చేయకుండా పంటలు పండికోవాలని ఆయన సూచించారు అడిగిన వెంటనే కావలి కాలువకు సాగునీరు అందించిన మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డికి, జిల్లా కలెక్టర్‌కి, ఇరిగేషన్ అధికారులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కావలి నియోజకవర్గం వైసిపి నాయకులున్నారు.

## సమస్యలు తీరుస్తా...ఒకసారి అవకాశం ఇవ్వండి



**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని 16 పంచాయతీలలో సమస్యలు తీర్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తనకు ఒక దఫా ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన బోగోలు పంచాయతీ చెంచులక్ష్మిపురంలోని తన స్వగృహంలో మంగళవారం 16 పంచాయతీలకు చెందిన గ్రామ పెద్దలు, యువత, మహిళలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీల్లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటికే పలు గ్రామాలలో తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వారికి వివరిస్తూ మరింత అభివృద్ధి చేసేందుకు కావలి నియోజకవర్గం నుండి రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తున్నానని తనకు అవకాశం ఇవ్వాలని ఆయన వారిని కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు, పిఎస్ఆర్ ట్రస్ట్ ముఖ్యులు పంది పెనుకొండయ్య గౌడ్, వెంకటేశ్వరనాయుడు, వాయిల లక్ష్మయ్య, పసుపులేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో సత్తా చాటిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల




**కావలి రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త** ఇటీవల విక్రమ సింహపురి యూనివర్శిటీ వారు నిర్వహించిన ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ ఆటల పోటీలలో కావలి శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఉమెన్స్ కబడ్డీ పోటీలలో విన్నర్స్‌గా, మెన్స్ కబడ్డీలో రన్నర్‌గా నిలవడమే కాకుండా వి.అర్చన 100 మీటర్ల హర్డెల్స్‌లో ప్రథమ స్థానంలో, 200 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో, కె.భూమిక జావలెన్‌త్రోలో తృతీయ స్థానంలో, కె.రాజేష్ హైజంప్‌లో తృతీయ స్థానంలో నిలిచి ప్రతిభను చాటిచెప్పారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. తమ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ పి.శ్రీని వాసులు, కళాశాల ప్రిన్సిపాల్ బీబావలి, అకాడమిక్ అడ్వయిజర్ డాక్టర్ యం.సాంబశివయ్య, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కన్నీటి వీడ్కోలు మధ్య గ్రంధి యానాదిశెట్టి అంత్యక్రియలు



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టి అంతిమ యాత్ర కన్నీటి వీడ్కోలు మధ్య సాగింది. గ్రంధి హఠాన్మరణానికి సంతాపంగా కావలి పట్టణంలోని షాపులన్ని మూసివేశారు. పూలవర్షం మధ్య గ్రంధి అమర్‌రహే అంటూ అంతిమయాత్ర గ్రంధి నివాసం నుంచి మంగళవారం బయలుదేరింది. ఈ అంతిమయాత్ర కావలి సినిమా హాలు రోడ్డు, ట్రంకురోడ్డు, బృందావనం కాలనీ మీదుగా ఉత్తర శివార్లలో స్మశాన వాటికకు చేరింది. టిడిపి, వైసిపి, బిజెపి, కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు ఈ అంతిమ యాత్రలో పాల్గొనడంతో అందరివాడు గ్రంధి అని మళ్లీ నిరూపించుకున్నట్లయింది. దాదాపు ఆరేడు కిలోమీటర్ల మేరకు గ్రంధి అంతిమయాత్ర ఔట్లు, బాణాసంచాల మధ్య కనీవినీ ఎరుగుని రీతిలో సాగింది. ఈ అంతిమ యాత్రలో దాదాపు 200 పైచిలుకు మోటార్‌సైకిళ్ళతో యువకులు, యువ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ఈ యాత్రలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, యువపారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి కన్వీనర్ సి.వి.సి. సత్యం, టిడిపి రాష్ట్ర నేత పమిడి రవికుమార్‌చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, కొండబిట్రగుంట పాలకమండలి చైర్మన్, బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రి, పట్టణంలోని డాక్టర్లు, న్యాయవాదులు, పట్టణంలోని అన్నపూర్ణ, అరుణోదయ, శుభోదయ, నవోదయ వస్త్ర వ్యాపారస్తులు, పట్టణంలోని అన్ని రంగాల్లోని వ్యాపారస్తులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, యువ వ్యాపార వేత్తలు పెద్దఎత్తున తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. గ్రంధి కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యను పరామర్శించి ఓదార్చారు. అంతిమ యాత్రలో గ్రంధి కుమారుడు, ముగ్గురు అల్లుళ్లు, ముగ్గురు కుమార్తెలు, మనవళ్లు పాల్గొన్నారు. కావలి పట్టణానికి తాను చేసిన సేవలకు ఇక సెలవు అంటూ గ్రంధి అంతిమ యాత్ర ఉద్వేగభరితం మధ్య సాగింది.

## నూతన ఆరోగ్యశ్రీకార్డుల పంపిణి



**జలదంకి, డిశంబర్19, ప్రభాతవార్తః** మంగళవారం నూతన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈమేరకు జలదంకి బిట్‌వన్ సచివాలయంలో ఎం.పి.డి.ఒ శింగయ్య, వైసిపి జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మలు దీనిని ప్రాంరంభిం చారు. పలువురు లబ్ధిదారులకు కార్డులు వారు అందజేశారు. నేటినుంచి గ్రామాలలో వైద్య సిబ్బంది వాలంటీర్లు ఇంటింటికి కార్డులు పంపిణీచేస్తారనితెలిపారు. లబ్దిదారులు ఆరోగ్యశ్రీయాప్ తమ మొబైల్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసేందుకు సిబ్బందికి సహకరించాలని కోరారు.

# కష్టపడుదాం.. టీడీపీని గెలిపిద్దాం



**నెల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** అందరం కష్టపడి కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని 2024లో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం నారాయణమెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణ, జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లు 11,13,14,15, 16,51వ డివిజన్ల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంటు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి ఆయన బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమ పురోగతిపై చర్చించారు. పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్దేశం చేశారు. మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టీడీపీ శ్రేణులకు నారాయణ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, అజీజ్‌లు మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకునేంత వరకు ప్రతి ఒక్కరం కష్టపడి పని చేద్దా మని తెలిపారు. సిటీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ హయాంలోనని, వైసీపీలో అభివృద్ధి శూన్య మన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలందరూ కృషి చేయాల న్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే.. చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిందేనన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజానాయుడు, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని కలిసిన పిఆర్‌టియూ నాయకులు



**నెల్లూరు, డిసెంబరు19 ప్రభాతవార్త-విద్య** తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మంగళవారం నగరంలోని స్ధానిక ఆయన కార్యాలయంలో పిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు పిఆర్‌టియూ నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రభుత్వ పెద్దలతో చర్చించి పరిష్కరించేందుకు తమ వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పిఆర్‌టియూ నాయకులు ఎమ్మెల్సీని శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియూ గౌరవాధ్యక్షులు అప్పారావు, జిల్లా నాయకులు తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రావూస్‌లో టిసిఎస్ ఉద్యోగమేళా




**నెల్లూరు, డిసెంబరు19 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక రావూస్ డిగ్రీ కళాశాలలో రెండురోజులపాటు ప్రముఖ్య ఎన్ఎంసీ కంపెనీ అయిన టిసిఎస్ వారి సంస్థల్లో ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఉద్యోగమేళాను నిర్వహిం చింది. ఈ మేళాలో నాలుగు జిల్లాలకు చెందిన బిఎస్సీ, బికాం, బిబిఎ బిఎస్సీ ఎల్ఎస్ పూర్తిచేసిన సుమారు వెయ్యిమందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు వారికి వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, స్కిల్‌టెస్టులను నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రావూస్ విద్యాసంస్ధల డైరెక్టర్ వై.శివసంకేత్ మాట్లాడుతు తమ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించటంతోపాటూ ఉద్యోగ, ఉపాధి కల్పనలో కూడా ప్రథమ స్థానంలో తమ సంస్థ నిలుస్తుందన్నారు. నాలుగు జిల్లాల్లో టిసిఎస్ సంస్థ తమ రావూస్ విద్యాసంస్థను ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ఎంపిక చేయటం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్ధల సిఈఓ ఎన్.శివారెడ్డి, సంస్థ ప్రతినిధులు, టిసిఎస్ హెచ్ఆర్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** కావలి రాజకీయ చాణిక్యుడు, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, మాజీ ఎయంసి, మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గ్రంధి యానాదిశెట్టి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. గ్రంధి పార్ధీవదేహాన్ని చూసి కంటతడి పెట్టారు. భౌతిక కాయంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కావలి తెలుగుదేశం పార్టీ నేడు పెద్దదిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విలువలతో కూడిన రాజకీయాలకు గ్రంధి నిలువెత్తు నిదర్శనమన్నారు. యానాదిశెట్టితో తనకు 30 ఏళ్ల అనుబంధం వుందన్నారు. ఎన్నో పదవులు అలంకరించి వన్నె తెచ్చారన్నారు. పట్టణ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని కోరారు.

## గ్రంధి చేసిన సేవలు కావలి ప్రజలు ఎన్నటికి మరువరు



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి చేసిన సేవలు కావలి ప్రజలు ఎన్నటికి మరువరని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి తెలిపారు. మంగళవారం గ్రంధి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలలో తన సొంత మార్క్‌ను సాధించిన వ్యక్తి గ్రంధి యానాదిశెట్టి అన్నారు. గ్రంధి తనకు అత్యంత సన్నిహితులన్నారు. రోజు మార్చి రోజు తనతో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రతి విషయం తనతో పంచుకునే వారన్నారు. ఆయన చేసిన పదవులకు ఎంతో వన్నె తెచ్చారన్నారు. ఆయన మృతి తనను ఎంతగానో బాధించిందన్నారు. గ్రంధి పవిత్ర ఆత్మకు శాంతికలగాలని కోరారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆరోగ్యశ్రీ పెంపుతో ప్రజల ఆరోగ్యంకు చేయూత



**దుత్తలూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో చికిత్స లకు అందించే నగదు మరింత పెంచుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసు కోవడం సామాన్య ప్రజల ఆరో గ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రా ధాన్యత తెలుస్తుందని ఉదయ గిరి నియోజకవర్గ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుత్తలూరు బిట్ -1 సచివాలయంలో నూతనంగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. వైద్య సేవల పరిమితి 25 లక్షల వరకు పెంచుతూ జగనన్న నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకంమన్నారు ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహరెడ్డి, సర్పంచ్ యనమల సుబ్బమ్మ, జెడ్పిటిసి సభ్యులు లెక్కల లక్ష్మికాంతమ్మ, సచివాలయా కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లురెడ్డి, ఎల్పి మాలకొండారెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వర్లు రెడ్డి, సొసైటి చైర్మన్ తుమ్మల వెంగయ్య, డైరెక్టర్ సురేందర్‌రెడ్డి సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## పేదల వైద్యంకు ప్రభుత్వం భరోసా ...మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**వరికుంటపాడు, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి వైకాపా ప్రభుత్వం కొండత అండగా నిలుస్తు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ తో ఖరీదైన వైద్యం ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారనీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామాపురం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కు నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రామాపురం బిసి కాలనీ లో గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అలాగే హుస్సేన్‌నగర్‌లో నిర్వహించిన గడపగడప కార్యాక్రమములో ప్రజలు, స్ధానిక వైకాపా నేత గ్రామంలో సిమెంటు రోడ్లు లేవని, అలాగే కాకోల్లు వారిపల్లి నుండి హుస్సేన్‌నగర్ మీదుగా అనేక సార్లు మంజూరైన రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టలనీ కోరారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 40 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు వేయింస్తానని హామి ఇచ్చారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆయన ప్రజల సమస్యలను తెలుసుకున్నా రు. అందరి సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న నవరత్నాలు ద్వారా ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను అందించి, ప్రతి కుటుంబానికి అండగా నిలిచారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో కోటి మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను సైతం అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి గా జగనన్న అత్యధిక మెజారిటితో గెలిపించాలనీ కోరారు. గడపగడపలో సంక్షేమ పథకాల కరదీపికలను అందజేశారు. జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్లు రాయవరపు మధుసూధన్‌రావు, దారపనేని చెన్నారాయుడు, మాజీ సర్పంచ్ మేడసాని చెన్నకేశవు లు, దుత్తలూరు మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, పార్టీజిల్లాఈసి మెంబర్లు మాగంటి శ్రీనివా సులు, దొంతిరెడ్డి జయసింహారెడ్డి, నేతలు జక్కం శ్రీనివాసులురెడ్డి, తొడెందులనరసింహ రావు, మల్లి, ప్రభాకర్‌రెడ్డి, వెంకరత్నం గ్రామస్తులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం అన్యాయం



**జలదంకి, డిశంబర్19, ప్రభాతవార్తః** తమ న్యాయమైన కొర్కెలను పరిష్కరించాలని గత ఎనిమిది రోజులుగ అంగన్‌వాడి వర్కర్లు, ఆయాలు సమ్మెచేస్తుంటే పరి ష్కరించాల్సిన ప్రభుత్వం బలవంతంగ కేంద్రాల తాళాలు పగలగొట్టడం కేంద్రాల నిర్వహణకు ప్రయత్నించడం అన్యాయమని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి మాల్యాద్రి అన్నారు. మం గళవారం స్తానిక సురే చెంచురెడ్డి భవన్‌లో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి నేతలు ఈమేరకు ఈచర్యను ఖండించారు. రాష్ట్ర మంత్రి బొత్సా సత్యన్నారాయణ తాళాలు పగులగొట్టమని ఆదేశించలేదని అయినా అదికారులు ఇలాంటి చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పనిభారంతో రోడ్డునపడ్డ అంగన్‌వాడీలను క్షోబకుగురుచేయకుండ సమస్య పరిష్కారదిశగ ప్రభుత్వం అడుగులు వేయాలని మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వ్యవసాయ కార్మికసంఘ మండ ల కార్యాదర్శి ఎం ఆంతోనిబాబు, మండల కమిటి సభ్యుడు యానాదయ్యలు పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేదే లేదు



**వింజమూరు, డిసెంబర్19, ప్రభాతవార్త** :అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసన తెలిపారు. మంగళవారం 8వ రోజు కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పెంచలనరసయ్య , సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్‌రెడ్డి , సిఐటియు గౌరవాధ్యక్షులు గోసు కామాక్షయ్య, ఎపిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బూదాల ప్రేమదాస్‌లు అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెంచలనరసయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలు న్యాయమైన తమ డిమాండ్‌లను పరిష్కరించాలని గత 8రోజులుగా ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. గత నాలుగు సంవత్సరాలు నుండి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత వ్వం దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కరించలేదన్నారు. విధిలేని పరిస్థితిలోనే సమ్మెలోకి వెళ్ళాల్సి వచ్చిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని , సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్‌సెంటర్లుగామార్చాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను 5లక్షలకు పెంచమని కోరుతున్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటా సచివాలయ ఉద్యోగులను ఉసిగొలిపి అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి కవ్వింపుచర్యలకు పాల్పడడం దుర్మార్గపు చర్య అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఈరోజు ఆదిశగా ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. గతంలో అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేవని నేడు సంక్షేమ పథకాలు కూడా రద్దు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనవరత్నాల్లో ఏ ఒక్క పథకం వర్తించలేదన్నారు. టిఎ, డిఎ బిల్లులు ఇవ్వకుండా అంగన్‌వాడీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులను అంగన్‌వాడీలపై ఉసిగొలిపి వారి మధ్య తగాదాలు పెట్టడం దారుణమన్నారు. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కవ్వింపుచర్యలకు పాల్పడితే అంగన్‌వాడీలు సమ్మె ను ఉధృతం చేస్తారని వారి పోరాటినికి అన్ని ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సీతాదేవి, మమత, సెక్టార్ లీడర్లు శారద, పావని, వసుంధర, 4 మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.